# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం 12, అక్టోబర్ 2023 పేజీలు: 04




# ఎవరీ.. కేఎస్ఆర్?

తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుఅయ్యే వరకు తన వంతు ఉద్యమం.. తను నమ్ముకున్న సిద్ధాంత పార్టీ కోసం ఎన్నోసార్లు జైలుకు పోవటం.. చిన్నతనం నుండే ఉద్యమ స్ఫూర్తి, పేద ప్రజల కోసం నిరంతర కృషి, అతడే కే ఎస్ ఆర్. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, కొండూరు గ్రామంలో తండ్రి ఆశిరెడ్డి తనయుడు గా జన్మించాడు ఈ కేఎస్ఆర్. వరంగల్ ప్రాంతానికి చెందిన కె ఎస్ ఆర్ అంటే కర్ర శ్రీనివాస్ రెడ్డి అని తెలియని వారు ఉండరు. ఈయన చిన్నతనంలోనే ప్రజలకు సేవ చేయడం, రాజకీయా ల్లోకి రావడం, ఎంతో ఇష్టంగా భావించేవాడు. 1976వ సంవత్సరంలో మే నెలలో పదో తారీఖున వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో జన్మించాడు ఇది కేఎస్ఆర్ పుట్టుక. ఇక కెఎస్ఆర్ విద్యాభ్యాసానికి వస్తే ఎంతో శ్రద్ధతో చదువు కున్న కేఎస్ఆర్ 1997 వ సంవత్సరం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తన మిగతా 2లో..

### ఆత్మగౌరవం తాకట్టు

# పెట్టొద్దు

- ఎమ్మెల్యే నియంత పోకడే పార్టీ మార్పునకు కారణం
- అచ్చంపేట మాజీ జెడ్పీటీసీ మంత్రియా నాయక్

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ప్రకాష్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 11:

ఆత్మగౌరవంతో బ్రతుకుతున్న మేము ఆత్మను చంపుకొని బిఆర్ఎస్ పార్టీలో పనిచేయడం ఇష్టం లేకనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అచ్చంపేట మాజీ జడ్పిటిసి మంత్రియా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ.. మిగతా 2లో..

**ఎవరి స్థానం ఎవరిదని గుర్తించలేని ఎమ్మెల్యే ఉన్నా లేకున్నా ఒకటే..**



### కాంగ్రెస్‌లో చేరిన ముఖ్య నేతలకు

# ఘన స్వాగతం

- హాజీపూర్ నుండి అచ్చంపేట వరకు భారీ బైక్ ర్యాలీ
- ఎమ్మెల్యే గువ్వలపై నిప్పులు చెరిగిన నేతలు
- ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టుకోలేం
- అచ్చంపేట గడ్డ వంశీకృష్ణ అడ్డ

అచ్చంపేట ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-భరత్ అక్టోబర్ 11:

గత నెల 27న బీఆర్ఎస్‌లో వివిధ పదవుల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక్కసారిగా కాంగ్రెస్ జెండా కిందికి చేరడంతో అచ్చంపేట నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. బుధవారం అచ్చంపేట మండలంలోని హాజీపూర్ చౌరస్తా మిగతా 2లో..



# నేనే పోలీస్?

- విధి నిర్వహణలో ఇలా ఉండాలి
- అచ్చంపేట నడిబొడ్డులో ట్రాఫిక్ మళ్లిస్తున్న గ్రామ పోలీస్ సెక్యూరిటీ



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 11:

అచ్చంపేట నడిబొడ్డు అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ట్రాఫిక్ అంతరా యం లేకుండా నేనే నిజమైన పోలీస్ అంటూ ఓ వ్యక్తి నోటిలో విజిల్ పెట్టుకొని వాహనాల రద్దీ లేకుండా పోలీసుల ముందే పంపిస్తున్న సంఘటన ఫోకస్ న్యూస్ వెలుగులోకి మిగతా 3లో..

# ఎవరీ.. కేఎస్ఆర్?

(మొదటిపేజీ తరువాయి..)

పదో తరగతి పూర్తి చేశాడు. అంతే శ్రద్ధతో చదువుపై ఉన్న ఇష్టంతో 2017 వ సంవత్సరంలో అంబేద్కర్ యూనివర్సిటీ నందు డిగ్రీ పూర్తి చేశాడు. ఇకనుండి కేఎస్ ఆర్ రాజకీయ ప్రవేశంలోకి వస్తే కే ఎస్ ఆర్ 2004వ సంవత్సరంలో నే రాజకీయంలోకి రంగ ప్రవేశం చేశాడు. కెఎస్ఆర్‌కి భారతీయ జనతా పార్టీ అంటే ఎంతో అభిమానంతో కూడిన ఇష్టం. పార్టీ కోసం ఏమైనా చేసే స్థితిలో ఉన్న కర్ర శ్రీనివాసరెడ్డి ఎన్నోసార్లు పార్టీ కోసం జైలు గోడల మధ్యలో శిక్ష అనుభవించాడు. 2009వ సంవత్సరంలో అప్పుడు ఉద్యమకారుడైన కెఎస్ఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాటం జరుగుతున్న వేళలో తన వంతు స్టైల్ చూపించాడు. తెలంగాణ రాష్ట్ర సాధనకై 2009వ సంవత్సరం అప్పటినుండి 2014 వరకు వెనదురుగాని పోరాటంలో కె.ఎస్.ఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఉద్యమంలో తన జీవితాన్ని పాలుపంచుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018 సంవత్సరంలో తన సొంత గ్రామం అయినా కొండూరులో సర్పంచ్‌గా పోటీ చేసి పరాజయం పాలయ్యాడు, అయినా ఊరుకోని కెఎస్ఆర్ 2019 వ సంవత్సరంలో రాయపర్తి మండలంలో జెడ్పిటిసి అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి పోటీ చేశాడు మళ్ళీ., కెఎస్ఆర్ జెడ్పిటిసిగా కూడా ఓడిపోయాడు ఆ సమయంలో, ఆ తర్వాత 2019 సంవత్సరంలో పార్లమెంట్ ఎలక్షన్ లలో ప్రచార ఇన్చార్జిగా బిజెపి పార్టీలో ఎన్నికయ్యాడు ఎన్నికయ్యాడు, అలా పార్టీలో కే ఎస్ ఆర్ చురుకుతనం చూసిన బిజెపి పార్టీ రాష్ట్ర వర్గం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 2020వ సంవత్సరంలో నియమించారు. 2020 అప్పటినుండి జనగామ అసెంబ్లీ ఇన్చార్జిగా పార్టీలో కొనసాగాడు, కొంతకాలం నుండి బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు ఆ తర్వాత బలోపేతానికి కృషి చేస్తూ నిరంతర సేవకుడిగా ప్రస్తుతం బిజెపి పార్టీలో ఎనలేని సేవలు చేస్తున్నాడు. కెఎస్ఆర్ బిజెపి పార్టీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ ఎన్నో సామాజిక కార్యకలాపాలు సమాజంలో చేశాడు. గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి, పదో తరగతి చదివి ఫస్ట్ సెకండ్ ర్యాంకులతో ఉన్నత విద్యను కనపరిచిన పిల్లలకు ఇప్పటివరకు 32 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు సెకండ్ ర్యాంకుగా గుర్తింపు పొందిన వారందరికీ నగదు బహుమతిలు అందజేశాడు. ఫస్ట్ ర్యాంకు వచ్చిన విద్యార్థికి పదివేల రూపాయల నగదు, సెకండ్ ర్యాంకు వచ్చిన విద్యార్థికి 5000 రూపాయల చొప్పున 9వ తరగతి, పదో తరగతి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అలా తనపై చదువుల కోసం తన సొంత ఖర్చులతో తనవంతు కృషి చేస్తున్నాడు. అదేవిధంగా కరోనా వైరస్ ప్రపంచాన్ని గడగలలాడించింది ఆ సమయంలో కరోనా వైరస్ బారిన పడిన ఎంతోమంది పేదలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారందరినీ గుర్తించి 85 కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఒక్కొక్క కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు తన సొంత ఖర్చులతో వారికి సహాయం అందించాడు. అందులో భాగంగా మునిసిపాలిటీ సిబ్బందికి కూడా కరోనా వైరస్ వల్ల ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రతి ఒక్కరికి తన నియోజకవర్గంలో 25 కేజీల బియ్యం బస్తాలను కూరగాయలను నిత్యవసర సరుకులను స్వయంగా వారికి పంచాడు. పాలకుర్తి నియోజకవర్గంలో దాదాపుగా 8 వందల క్వింటాల బియ్యం బస్తాలను కెఎస్ఆర్ పేదలకు తన సొంత ఖర్చులతో పంపిణీ చేశాడు. కేఎస్ఆర్ రాజకీయంలో బిజెపి పార్టీకి ఎన్నో ఎనలేని సేవలు చేస్తూ, తన సొంత ఖర్చులతో ఎంతోమంది నిరుపేదలకు సాయం అందిస్తూ తనా నియోజకవర్గంలో అన్నలకు తమ్ముడుగా, తమ్ముళ్లకు అన్నగా,అక్కచెల్లకు తోపుట్టువుగా సమాజంలో కలిసి పోతూ ప్రాతినిధ్యం ప్రజల మధ్యలో ఉంటున్నాడు. ప్రజలకు అందుబాటులో ఉంటూ,పార్టీకి ప్రతినిమిషం సేవ చేస్తూ వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రజలకు నాయకుడిగా తదైన శైలి చూపిస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నాడు. 2006వ సంవత్సరంలో యెల్లో క్యాబ్స్, జ్యోతి ట్రాన్స్పోర్ట్ సర్వీస్ను కెఎస్ఆర్ స్థాపించాడు. దీనికి చైర్మన్గా ఉన్న కేఎస్ఆర్ హైదరాబాదు నగరంలో ముందుగా 2006వ సంవత్సరంలో బ్రాంచ్‌ని మొదలుపెట్టాడు. ఆ తర్వాత వ్యాపారంలో రంగంలో ఎదుగుతూ వెనుతిరగకుండా కేఎస్ఆర్ 2010 సంవత్సరంలో బెంగళూరులో తన సొంత బ్రాంచ్లను స్థాపించాడు. ఆ తర్వాత చెన్నైలో 2013లో తన యెల్లో క్యాబ్స్, జ్యోతి ట్రాన్స్పోర్ట్ సర్వీస్లను ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రారంభించాడు. అంచెలంచలుగా అటు రాజకీయంలో ఇటు వ్యాపార రంగంలో ఎదుగుతూ, ప్రజాసేవలో ముందుటున్న కె ఎస్ ఆర్. 2016 సంవత్సరంలో ఎల్లో టూర్స్ మరియు ట్రావెల్స్ ను 50 బస్సులతో హైదరాబాద్, తిరుపతి, వైజాగ్, చెన్నై, పూణే లాంటి పెద్దపెద్ద నగరాల్లో పట్టణాల్లో సేవలు ప్రారంబించాడు. ఆ విధంగా ప్రజలకు కే ఎస్ ఆర్ పాలకుర్తి నియోజకవర్గం లో సేవలు అందిస్తున్నాడు. కర్ర శ్రీనివాస్ రెడ్డి తన యువతరం నుండి ప్రజలకు సేవ చేసే గుణం ఉంది,అప్పటి నుండే ప్రజలకు సేవ చేయడం కే ఎస్ ఆర్ కి ఎంతో ఇష్టం. ఎన్నిసార్లు ఓటమిపాలు అయినా ప్రజల బాగు కోసం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజలకు సేవ చేయడం నాకు ఎంతో ఇష్టమని, ప్రియమైనదని ప్రజలు ఆదరిస్తే ప్రజాసేవకే నా జీవితం అంకితమని ఎలాగైనా సమాజంలో మంచి గుర్తింపు పొంది, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు నాయకుడిగా సమాజానికి సేవ చేయాలనే తపనతో బిజెపి పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా కె యస్ ఆర్ సేవలు అందిస్తున్నాడు. ప్రస్తుతం జనగామ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పార్టీలో కొనసాగుతున్నాడు.

# ఆత్మగౌరవం తాకట్టు పెట్టొద్దు



(మొదటిపేజీ తరువాయి..)

2002 సంవత్సరంలో ఎంటెక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగంలో పనిచేశానన్నారు. అక్కడి నుండి రాజకీయ ప్రస్థానం మొదలైంది అన్నారు. నా స్వగ్రామమైన ఐనోల్ గ్రామంలో ఎంటిఅర్ ఓ ప్రైవేటు పాఠశాలను నడిపిస్తూ ఓ పక్క రాజకీయంలో ఉండేవాడినని తెలిపారు. తెలంగాణ మూమెంట్ మామూలుగా ఉండడం వల్ల మళ్లీ తిరిగి హైదరాబాదులో చైతన్య కాలేజీలో ప్రిన్సిపాల్ గా విధి నిర్వహణలో ఉన్నానని తెలిపారు. 2018 లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసి గెలవడం పట్ల అచ్చంపేట మండల జడ్పిటిసి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పలు సమస్యలపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దృష్టికి తీసుకువెళ్తే అన్ని నేను చూసుకుంటానని మాట దాటుడు ప్రయత్నం చేసే వారన్నారు. జెడ్పిటిసి స్థానంలో ఉన్న నాకు ఎలాంటి గౌరవం లేకపోవడంతో పాటు ఎమ్మెల్యే స్విపర్ నుండి అన్ని నేనే చూసుకుంటాను ఎవరు జోక్యం చేసుకోవద్దని నియంత పోకడ పోతున్నారని విమర్శించారు. అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజనులకు ఎలాంటి పనులు చేయలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ గుడి కోసం వెనుకడుగు వేశారన్నారు. నేరుగా గిరిజనుల ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన మమ్మల్ని ఎప్పటికప్పుడు హేళన చేస్తూన్న ఎమ్మెల్యే తీరు వ్యవహారం నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఆత్మగౌరవం చంపుకొని బిఆర్ఎస్ పార్టీలో ఉండడం కన్నా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న సంకల్పంతో ముందుకు వెళ్లామన్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తీరు నచ్చక మూడు సంవత్సరాల క్రితమే అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఘాటుగా సవాల్ విసిరాడు. అచ్చంపేటలో డాక్టర్ వంశీకృష్ణ గెలిపిదేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముఖ్య నేతలకు

# ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి..)

నుండి అచ్చంపేట పట్టణం అంబేద్కర్ కూడలి వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ముఖ్య నేతలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ పతనం కాయం కావడానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే బాలరాజు వైఖరి నచ్చక బిఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీ, సీనియర్ నేతలు, ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో దేశం, రాష్ట్రంలో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అమలు పరిచిన ఆరు గ్యారెంటీ స్కీములు తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామం ఇంటింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రాచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వైఫల్యాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపాలన్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకొని బిఆర్ఎస్ పార్టీలో ఉండలేకపోయామని మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం రెడ్డి, జడ్పిటిసి మంత్రి నాయక్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో కిందిస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు తన ఆధిపత్యం వైఖరితో పాలన కోణ సాగించాలనే దుర్మార్గపు ఆలోచన విధానాలు ఎమ్మెల్యే బాలరాజుకు ఉందన్నారు. ఆయన నియంత పాలన వైఖరి నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అచ్చంపేట గడ్డ వంశీకృష్ణ అడ్డ అని పలువురు నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. వలసవాది అయిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ ప్రాంతం నుండి తరిమేషెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాబోయే సీఎం రేవంత్ రెడ్డిని గెలిపించుకొని, అచ్చంపేట ఎమ్మెల్యేగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలిపించుకుంటే అచ్చంపేట నియోజకవర్గం మమత అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అచ్చంపేట లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పలు నేతలు అన్నారు. జెడ్పి వైఎస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఉప్పునుంతల జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి. అచ్చంపేట వైస్ ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మంత్రియ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం రెడ్డి, బిఎస్పి నేత కొయ్యల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే సభ్యత సంస్కారం లేని వ్యక్తి అని వారు మాట్లాడారు.ఎంపీపీ పదవులు సర్పంచ్ పదవులు నామినేటెడ్ పదవులు అమ్ముకున్న ఘనత అచ్చంపేట ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. నోరు అదుపులో ఉండదు, మాట అదుపులో ఉండదు ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అని వారన్నారు. అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత మేరు శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, కట్ట అనంత రెడ్డి, నరసయ్య యాదవ్, కౌన్సిలర్ గౌరీ శంకర్, సీనియర్ అడ్వకేట్ రాజేందర్, రామనాథం, ఖాదర్ బాషా, మహబూబాబాద్ సంతోష్ రెడ్డి, పవన్లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావలి

# కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కె.శశాంక





**మహబూబాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 11:**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావలిని పకడ్బందీగా అమలు జరిగే విధంగా జిల్లా అధికారులు చూడాలని అన్నారు. ఎటువంటి సందేహాలున్న నివృత్తి చేసుకోవాలని ప్రతి మండల, డివిజన్, గ్రామ పంచాయితీల భవనాలలో ఇంకా ఏమైనా ఫోటోలు,క్యాలెండర్, స్టిక్కర్స్ ఉంటే తీసివేయాలని ప్రతీ సంక్షేమ,అభివృద్ధి పథకాలకు సంబంధించి రాజకీయ పార్టీల ఫోటోలు లేకుండా చూసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై ప్రభుత్వ కార్యాలయాలలో క్రింది స్థాయి సిబ్బందికి అవగాహన కలిగించాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమలుకు ముందు సాంక్షన్ అయి ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చూడాలని ఇంకా కొత్తగా సాంక్షన్ పనులకు పర్మిషన్ ఇవ్వవద్దని అన్నారు. ఎటువంటి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియమాకాలు చేపట్టవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రజావసరాలకు వాడే వాహనాల విషయంలో కోడ్ అమలును అధికారులు చూడాలని సూచించారు. కార్యాలయాల్లో ఓటర్ ఆవేర్నెస్ ఫోరం తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్క జిల్లా అధికారి తమ కార్యాలయాలలో సిబ్బందితో ఓటర్ యాప్ లో తమ పేరును ఉన్నది లేనిది నిర్ధారించుకునేలా చూడాలన్నారు. రెండు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉన్నారు.పోలింగ్ సిబ్బంది కొరకు కేపబులిటీని బట్టి సిబ్బందిని నియమించుకోవడం జరుగుతుందని అందులో ఎటువంటి మినహాయింపు ఉండదని తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, ఆర్అండ్‌బీ ఈ ఈ తానేశ్వర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి

**తిరుపతి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 11:**

కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం సతీసమేతంగా శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న ఆయన.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు వారికి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ ఎస్ పార్టీ విజయం సాధించాలని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో రాణించాలని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు.



## ఈవియం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 11:**

జిల్లా కలెక్టర్ కె.శశాంక పట్టణంలోని ఐ.డి.ఓ.సి దగ్గరలోని ఈవియం గోదాంను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూం, గోదాం సీలు, సిసి కెమేరాలు పరిశీలించారు. గోదాం వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వీడియో రికార్డింగ్ ఎప్పటికప్పుడు భద్రపరచాలని అన్నారు.ఈ తనిఖీలో మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, తహసీల్దార్ బి భగవాన్ రెడ్డి, ఎలెక్షన్ సూపరింటెండెంట్ పవన్, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నేనే పోలీస్?

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకొచ్చింది. బుధవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా బుర్ర నిరంజన్ లింగోటంకు చెందిన వ్యక్తి, సాక్షాత్తు జన సమూహంలో నేనే నిజమైన పోలీసులు అంటూ పోలీసుల ముందు విజిల్ పట్టుకొని ట్రాఫిక్ ను నియంత్రించడం జరిగింది. పోలీసులు సరదాగా లింగోటం గ్రామ పోలీస్ నిరంజన్ తో మాట్లాడుతూ కాలక్షేపం చేశారు. ఒంటిపై ఎర్రటి సెటర్ ధరించి పోలీస్ స్టిక్కర్ లేబుల్తో నోట్లో టీక పెట్టుకుని పలువురికి దర్శనం ఇచ్చాడు. పోలీసులు చేయలేని పని గ్రామ పోలీస్ సెక్యూరిటీ వేషధారణతో ట్రాఫిక్ ను మళ్ళించడం వ్యక్తం చేశారు.




## ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ ప్రిసనర్స్ కమిటీ

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 11:**

పట్టణంలోని జిల్లా కోర్టుల సముదాయంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ కె.శశాంక, జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్, సురేష్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ ,సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాస్ సభ్యులుగా అండర్ ట్రయల్ ప్రిసనర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కువ కాలం జైలులో ఉన్న ఖైదీలలో విడుదలకు అర్హులైన వారి కేసులు విచారించి ఏవిధంగా విడుదల చేయాలనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, క్రైమ్ బ్యూరో సి.ఐ.సి.హెచ్ శ్రీనివాస్, లైజన్ అధికారి ఎస్.ఐ వెంకటాచారి పాల్గొన్నారు.



## చెక్ పోస్ట్ తనిఖీలలో భారీగా పట్టుబడుతున్న నగదు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 11:**

పట్టణ కేంద్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు చేస్తున్నారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో బస్సులో వెళ్తూన వ్యక్తి నుండి 3 లక్షల రూపాయలు, అదేవిదంగా కారును తనిఖీ చేయగా 5 లక్షల రూపాయలు ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న మొత్తం ఎనిమిది లక్షల నగదు పట్టుకున్నట్లు తొర్రూర్ ఎస్సై జగదీశ్ తెలిపారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్ మాట్లాడుతూ వాహనాలలో వెళ్తున్న వ్యక్తులు, అధిక నగదు బంగారం వెండితో ప్రయాణిస్తున్నట్లయితే వాటి విలువకు తగిన రసీదులు ఉండాలని లేనిచో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

